

# అయోధ్య లేని లోటు
# పేద వర్గాలకు నష్టం


- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి
- అంకితభావం, కార్యదీక్ష కలిగిన నేత అయోధ్య
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ఆశయాలను ముందుకు తీసుకెళతాం
- జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

8



**కొత్తగూడెం / మణుగూరు ఆగస్టు 7 నవభూమి ప్రతినిధులు:** పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా ఎత్తిన బొల్లోజు అయోధ్య లేనిలోటు పేదవర్గాలు, కార్మికులకు ప్రజలకు తీరని నష్టమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట రెడ్డి అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య సంతాప సభ మణుగూరు మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా చాడా మాట్లాడుతూ తాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న రోజుల్లో చేపట్టిన ప్రజాపోరుయాత్ర చేసిన సమయంలో ఈ ప్రాంత సమస్యలపై ఆయోధ్య చక్కగా వివరించారని చెప్పారు. పోడురైతులు పడుతున్న పలు సమస్యలను నేరుగా చూపించారని, సమస్యల పట్ల ఆయనకున్న అవగాహన, వాటిని పరిష్కరించటానికి ఆయన చేసిన కృషి పట్టుదల ఎంతో క్రమశిక్షణతో కూడుకొన్నదన్నారు. అదే క్రమశిక్షణ, నిభద్దతతో పేదల,కార్మికుల, కర్షకుల, అన్ని వర్గాల ప్రజల సమస్యలను తీర్చటంలో ముందుండి పోరాడిన నాయకుడు అయోధ్య అని, ఆయన మరణం ఈ ప్రాంత ఉద్యమానికి, ప్రజలకు తీరని లోటన్నారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో అక్కడ అయోధ్య ఉండేవారని, నిస్వార్థంగా పనిచేసేవారని, ప్రజల పక్షపాతిగా చివరి వరకు ఉన్నారని, అలాంటి నేత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం సిపిఐ శ్రేణులను తీవ్రవిశాదంలో ముంచిందని చెప్పారు. ఆయన కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని చెప్పారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కార్యదీక్ష, క్రమ శిక్షణ, నిబద్ధత గలగిన నేత అయోధ్య అన్నారు. 40 ఏళ్లపాటు ఈ ప్రాంతంలో ఉధ్యమాన్ని నిర్మిస్తూ ఎన్నో ఆటుపోట్లను సైతం తట్టుకున్నారని, ఆఖరికి నక్సలైట్లతో ప్రాణహానీ ఉందని తెలిసినప్పటికీ జాగ్రత్తలు తీసుకుటూనే పార్టీ నిర్మాణం లో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఒక దశలో అప్పటి ఈ ప్రాంత నక్సలైట్ పార్టీ అయోధ్యను అడువుల్లోనికి తీసుకెళ్లి చంపుతామని, బెదిరించారని, సిపిఐ వల్ల ఈప్రాంతంలో అనేక గ్రామాలు వెలుస్తుండటంతో జనసంచారం పెరిగి అడవులు తగ్గిపోతున్నాయని, తద్వారా నక్సలైటు ఉధ్యమానికి చోటువచ్చే ప్రమాదం ఉందని, ఇక్కడి నుండి వెళ్లిపోవాలంటూ తపాకీ తలపై పెట్టినప్పటికీ జంకు లేకుండా చావనన్న చస్తాను కానీ ఎర్రజెండాను విడిచి వెళ్లే ప్రసక్తే లేదని తెగేసి చెప్పిన ధీశాలి అయోధ్య అని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక భూ పోరాటులు చేపట్టిన పేదకు ఇండ్లు, భూములు పంచారని, ప్రధానంగా బిటిపిఎస్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి యువతకు ఉద్యోగాలు ఇప్పించడంలోనూ, బిటిపిఎస్ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు సముచితమైన పరిహారం ఇప్పించడంలో ఆయన చేసినకృషి తరతాల వరకు మరువలేనిదన్నారు. బూర్గంపాడు నియోజకవర్గం ఉన్నరోజుల నుండి నేటి పినపాక నియోజకవర్గంగా రూపాంతరం చెందిన నాటి వరకు ఆయన పార్టీ కోసం చేసిన కృషి మరువలేదని, ఆ నాటి రోజుల్లో సిపిఐ ఎంఎల్ఎలను గెలిపించడంలో కీలక భూమిక పోషించారని, సింగరేణి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఖమ్మం జిల్లా పరిషత్ పైస్ చైర్మన్గా పనిచేసి ఈ ప్రాంతాభివృద్ధికి పాటుపడ్డారని, ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనా ఎర్రెజండాను కింద పడ నివ్వలేదన్నారు. అలాంటి అయోధ్య నేడు ఎర్రజెండా కప్పుకుని అందర్నీ శోక సంద్రములో ముంచి వెళ్లిపోయారని చెప్పారు. భౌతికంగా అయన మన మధ్య లేకున్నప్పటికీ ఆయన చూపిన మార్గం కళ్లముందే కదలాడుతోందని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేసిన నాడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లని చెప్పారు. అయోధ్య మృతి చెందారనే విషయాన్ని ఇప్పటికీ నమ్మలేకుండా ఉన్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. ఒకానొక దశలో పాషా కంటతడి ఎదిగిన నేత అయోధ్య అని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. సిపిఐ జిల్లా మహాసభలు అశ్వారావుపేట లో జరిగిన సమయంలో అయోధ్య మాట్లాడిన తీరు అందర్నీ ఆలోచింపజేసిందన్నారు. జిల్లా మూడో మహాసభల్లో అమర వీరుల స్మారక జ్యోతిని అందుకున్నారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపట్ల ఆయనకున్న అవగాహన, వాటి పరిష్కారం దిశగా చేసే కృషి ఎప్పటికీ మరువలేనిదని చెప్పారు. బిటిపిఎస్ ఏర్పాటుకు చేసిన కృషికి, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. పోడు భూములు సాగుదారులకు పట్టాలిప్పించారని, భూ పోరాటాలు చేసి అనేక ఎకరాలు పేదలకు పంచారని, ఈ ప్రాంతంలో పలు గ్రామాలు నిర్మించారని చెప్పుకొచ్చారు. కమ్యూనిస్టు పార్టీ ఓ మంచి నేతను కోల్పోవడం దురదృష్ట కరమని, ఆయన ఆశయాల సాధనకు పాటుపడుతూ ఆయన చూపిన మార్గాన్ని ఆనుసరించాలని పిలుపునిచ్చారు. అయోధ్య కుటుంబానికి సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సిపిఐ లో మంచి నేతగా గుర్తింపు ఉన్న అయోధ్య లేకపోవడంతో ఆ పార్టీ పోరాటాలని నష్టమే అన్నారు


# నవభూమి
## జిల్లా అనుబంధం
08 ఆగస్టు,2025 శుక్రవారం పేజీలు:8
www.epaper.navabhoomi.in

## 15 నాటికి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల
# పరిష్కారానికి కృషి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సాదా బైనామా దరఖాస్తులకు నోటీసులు జారీ చేయాలి
- ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేస్తాం
- కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై మండల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 07:** ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, ఎన్ని దరఖాస్తుల పరిశీలన జరిగింది, ఆగస్టు 15 నాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి 75 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాదా బైనామా కు సంబంధించి ఉన్న 49 వేల దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. సాదా బైనామా మినహాయించి పెండింగ్ ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా ప్రస్తుత స్థితిగతులపై నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తు సంబంధించి నోటిసుల జారీ పూర్తి చేయాలని, రోజూ మండల స్థాయిలో కొన్ని దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం చేయడంలో మంచి పురోగతి సాధించాలని అన్నారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఎక్కడా తప్పులు జరగడానికి వీలు లేదని అన్నారు. ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను జిల్లా స్థాయిలో ర్యాండమ్ గా చెక్ చేయడం జరుగుతుందని, భూ భారతి చట్టం నిబంధనలు పాటించని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి దరఖాస్తులు పరిష్కారం అయ్యే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు తీసుకోరాదని, ప్రతిరోజు రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండాలని, ఈ వివరాలు రోజు నోటిఫై చేసిన నమునాలో రిపోర్ట్ చేయాలని అన్నారు. డివిజన్ పరిధిలో వెనకబడిన మండలాలపై రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు మండల తహసిల్దార్ లతో సమీక్షించుకుంటూ రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండేలా చూడాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులలో ముందు నోటీసులు జారీ చేయాలని, అనంతరం నిబంధనల ప్రకారం భూ భారతి చట్టం, సాదా బైనామా గైడ్ లైన్స్ ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులు పక్కన పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. అంతకుముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తహసీల్దార్లతో సమీక్షిస్తూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, డిప్యూటీ సీఎం ల సమయం తీసుకొని పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు చేయాలని అన్నారు. వివిధ దశలలో పురోగతిలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏన్కూరు లో 40 ఇండ్లను లబ్ధిదారులు ఆక్రమించారని, దీనిపై నివేదిక అందించాలని తహసిల్దార్ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇండిపెండెంట్ గా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు ఇందిరమ్మ ఇండ్ల తరహాలో లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలని, ఆసక్తి అర్హత గల లబ్ధిదారులను వారం రోజులలో ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, జిల్లాలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం మండలం అభివృద్ధికి

# రూ.77 కోట్ల 50 లక్షలకుపైగా నిధులు మంజూరు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రూ.46 కోట్లతో తిరుమలాయపాలెం మండలంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు
- మండలంలో ఉన్న ఆసుపత్రి 50 పడకలకు అప్‌గ్రేడ్
- తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి









**ఖమ్మం/తిరుమలాయపాలెం, ఆగస్టు -05:** తిరుమలాయపాలెం మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షల పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి వారం రోజుల తర్వాత నిన్న రాత్రి కురిసిన వర్షం రైతాంగానికి మేలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టామని అన్నారు.

తిరుమలాయపాలెం (మామిళ్ళకుంట) నుండి ఎదుల్లచెరువు వరకు ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, తిరుమలాయపాలెం నుండి పిండిప్రోలు వయా డొంక వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.

తిరుమలాయపాలెం మండలంలో 45 కోట్లతో ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, దీని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, విద్యార్థులకు తరగతులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 30 పడకల ఆసుపత్రి 26 కోట్లతో 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. తిరుమలాయపాలెం నుంచి ముల్కలపల్లి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోటి 50 లక్షలు, అంతర్గత సిసి రోడ్లకు 92 లక్షలతో పూర్తి చేసి మరో 50 లక్షలు మంజూరు చేశామని అన్నారు. తిరుమలాయపాలెం మండల హెడ్ క్వార్టర్ కు 77 కోట్ల 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా పాలన సాగిస్తున్నదని అన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ఒక విడత మంజూరు చేశామని, మరో 3 విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. కులాలకు, మతాలకు పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు.

తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించనున్నామని అన్నారు.

గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రేషన్ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని, ఇప్పటి వరకు 5 లక్షల 17 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే విచారించి మంజూరు చేస్తామని అన్నారు.

గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మంత్రి చేతుల మీదుగా 3 కోట్ల పైచిలుకు వ్యయంతో 2 బీటీ రోడ్లు నిర్మాణ పనులు శంకుస్థాపన చేశామని, ఈ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా 20 వేల పైగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు ద్వారా పేద కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యంతో పాటు 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం లబ్ది సైతం చేకూరుతుందని, రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారుల సంతోషం చూస్తే చాలాసంతృప్తి లభిస్తుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

తిరుమలాయపాలెం రైతు వేదిక ఎదురుగా నిర్మాణంలో ఉన్న తోట శ్రీనివాస్ ఇందిరమ్మ ఇంటిని, మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. లబ్దిదారుని ముఖంలో సంతోషాన్ని చూసి అభినందించారు. వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు.

అనంతరం మంత్రివర్యులు ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు.లి ఎం.వి.పాలెంలో 72 లక్షలతో గూడూరుపేట జెడ్పీ రోడ్డు వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు, తనగంపాడు వద్ద 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత బి.టి. రోడ్ల నిర్మాణానికి, కస్నాతండ వద్ద కస్నాతండ నుండి ములకలపల్లి వయా కోతులవాగు వరకు 2 కోట్ల 64 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బుర్ర రాజశేఖర్ రెడ్డి, మాజి ఎంపిపి అశోక్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం, బనిగండ్లపాడులో వైద్య శిబిరం

**ఎర్రుపాలెం, నవభూమి ఆగస్టు7 :** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలోని బిసి కాలనిలో గురువారం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.శిబిరంలో జ్వరం,జలుబు, దగ్గు,వంటి వివిధరకాల వ్యాధులతో బాధ పడుతున్న 57 మందిని పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని,ప్రస్తుతంవర్షాకాలంలో డెంగ్యూ ,చికెన్ గున్యా,టైఫాయిడ్,అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలందరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు,పాత టైర్లు,రోళు ౢ,కూలర్ల లో నీరు నిల్వలేకుండా చూసు కోవాలని అన్నారు.కాచిచల్లార్చిన నీటిని తాగాలని, డెంగ్యూవ్యాధిలక్షణాలైన అధిక జ్వరం, తీవ్రమైనతలనొప్పి, కండరాలు,కీళ్ల నొప్పు లు,చర్మం పైన దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటే బనిగండ్లపాడు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిపరీక్షలుచేయించుకొవాలనితెలిపరు. ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయ డం జరుగుతుందని వివరించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ కార్తీక్, హెల్త్ సూపర్వైజర్ లతాశ్రీ,హెల్త్ అసిస్టెంట్ అశోక్, ఏఎన్ఎం రత్నమ్మ, ఆశాకార్యకర్తలు ధనలక్ష్మి, సుధ, రమాదేవి, హైమావతి, విమ లకుమారి, సుజాత, రుక్మిణి పాల్గొన్నారు.



# ఘనంగా చాగంటి కృష్ణమూర్తి 90వ పుట్టినరోజు వేడుకలు

## కృష్ణమూర్తితో కలిసి 90 మొక్కలు నాటిన న్యాయమూర్తి కీర్తి చంద్రిక రెడ్డి







**ఇల్లెందు రూరల్ ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరికీ సుపరిచితులైన చాగంటి కృష్ణమూర్తి 90వ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి హాజరయ్యారు. ఇల్లందు కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ పుట్టినరోజు వేడుకల్లో 90 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా కృష్ణ మూర్తి, జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి తో కలిసి 90 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మహాజన సంఘం అధ్యక్షులు ఉప్పుగండ్ల రవీందర్, కార్యదర్శి కొమ్మినేని రమేష్, కోశాధికారి జవ్వాజి వేణు ప్రసాద్, ప్రచార కార్యదర్శి దుద్దుకూరి సుమంత్, సహాయ కార్యదర్శి గుజ్జర్లపూడి రాంబాబు, కమ్మ సంఘం పెద్దలు నామా సుధాకర్, నేలవెల్లి నరసింహారావు, బయ్యారం కమ్మ మహాజన సంఘం సభ్యులు సుభాష్ నగర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కేటీఆర్‌ను కలిసిన మైనారిటీ నేత గౌసుద్దీన్



**కారేపల్లి, నవభూమి ,ఆగస్టు7:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట తారకరామారావు(కేటీఆర్)ను బీఆర్ఎస్ మైనారిటీ జిల్లానాయకులు కారేపల్లికి చెందిన షేక్ గౌసుద్దీన్ కలిశారు. గురువారం హైదారాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన గౌసుద్దీన్ జిల్లాలో పార్టీ పరిస్థితి, మైనారిటీల సంక్షేమంపై ప్రభుత్వ వివక్షతను వివరించారు. బీఆర్ఎస్ పటిష్టంగా ఉందని కార్యకర్తలను ఉత్సహ పరిచే కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. దీనిపై కేటీఆర్ స్పందించి గౌసుద్దీన్ అభినందించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ నభ్యసిస్తున్న గౌసుద్దీన్ కుమార్తె షేక్ మదీనా కౌసర్ ను కేటీఆర్ అభినందించి కళాశాలలో మెస్ చార్జీలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ల్యాఫ్‌ట్యాఫ్‌ను అందజేశారు. కేటీఆర్ దాతృత్వానికి గౌసుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో మైనార్టీ నాయకులు ఖలీలుల్లాఖాన్ తదితరులు ఉన్నారు

# ఉపాధ్యాయులు లక్ష్యంతో పనిచేయాలి

■ రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి భాయి







**కొత్తగూడెం ఆగస్టు 7 నవభూమి జిల్లా బ్యూరో:** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, దానికి అనుగుణంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని రాష్ట్ర పరిశీలకురాలైన ఎస్ ఐ ఈ టి డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి భాయి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని జూలూరుపాడు మండలంలోని ఉన్న కేజీబీవీ పాఠశాలను సందర్శించిన అనంతరం కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మరియు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో యుడైస్ ప్లస్, అపార్ జనరేషన్, విద్యార్థుల, ఉపాధ్యాయుల ఎఫ్ ఆర్ సి, పిల్లల సామర్థ్యాల పెంపుదల, టెక్స్ట్ బుక్స్ మరియు యూనిఫార్మ్ పంపిణీ మొదలగు అంశాలపై జిల్లా ప్రగతిని విశ్లేషించి పెండింగ్లో ఉన్న అన్ని రకాల పనులను పదవ తేదీలోగా పూర్తి చేసి నివేదికలు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నప్పుడు పాఠశాలలకు, వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు మంచి గుర్తింపు లభిస్తుంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యా వ్యవస్థ పని చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ డైరెక్టర్ సూచించిన అన్ని రకాల సూచనలను పరిగణలోకి తీసుకొని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విద్యా వ్యవస్థను ముందుకు నడిపించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజశేఖర్, జె. అన్నమణి, ఎస్ కే సైదులు, ఎన్ సతీష్ కుమార్, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**గుండాల ఆగస్టు 7 నవభూమి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 1 నుండి 9వ తేదీ వరకు జిల్లాల్లో, మండల కేంద్రాల్లో గ్రామ గ్రామాన ఆదివాసి మీటింగులు నిర్వహించాలని (ఎ ఐ టి ఎఫ్) పిలుపునిచ్చింది. గురువారం గుండాల మండలం రేగులగూడెం గ్రామంలో పూనెం శ్రీను అధ్యక్షత వహించగా (ఎ ఐ టి ఎఫ్) జిల్లా నాయకులు ఇర్ప రాజేష్ దొర మాట్లాడుతూ ఆదివాసి గుడాలలో ఉచితంగా విద్య, వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలనీ, పెసా చట్టన్నీ పకడ్బందీగా అమలు చేయాలని, 1/70 అటవీ హక్కుల చట్టం2006 లను పకడ్బందీగా ఆమలు చేయాలనీ వారు అన్నారు. ఎ ఐ టి ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు రేగులగూడెం గ్రామంలో మూలవాసులైన ఆదివాసీలతో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చింది పేరుకే కానీ ఆదివాసులను అభివృద్ధి చేయడం లో ఐక్యరాజ్య సమితి విఫలమైందని అన్నారు. పేరుకు మాత్రమే ఆదివాసులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలుకుతున్న ఈ పాలకవర్గాలు ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ దేశానికి మూలవాసులైన ఆదివాసుల సాంప్రదాయాలు సంస్కృతులు వేరుగా ఉంటాయి. ఏళ్ల సంవత్సరాలుగా అడవుల్లో భయంకరమైన కర మృగాల మధ్యన జీవనం కొనసాగిస్తూ కొండలు కోనలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసులకు అడవుల నుండి వెల్లగొట్టే కుట్రలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో 46 రకాలుగా ఖనిజ సంపదలు ఉన్నాయి. ఈ ఖనిజ సంపదను బడ వ్యాపారస్తులకు కార్పొరేట్ శక్తులు అంబానీ కట్టబెట్టే కోసం అడవుల నుండి వెళ్ళగొట్టే కుట్ర చేస్తుంది అందులో భాగమే ఆదివాసులకు అండగా ఉన్న నాయకులకు కేసులు పాలు చేస్తున్నారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో (ఎ ఐ టి ఎఫ్) అనునిత్యం ఆదివాసుల సమస్యలను పరిష్కరించడానికి పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

■ సింగరేణి సిఎండిని కలిసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజకుమార్



**కొత్తగూడెం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ లో సింగరేణి భవన్ లో గురువారం ఉదయం సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ను గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్ కలిశారు. పలు కార్మిక సమస్యల పై చర్చలు జరిపారు. దానిలో ప్రథమంగా సిఎండి, డైరెక్టర్ల స్ట్రక్చర్ సమావేశంలో ఒప్పుకున్న పలు కార్మికుల సమస్యలపై పదిహేను రోజుల్లో సర్కులర్లు యాజమాన్యం విడుదల చేస్తుందని తెలిపారు. దానిలో ప్రథమంగా మైనింగ్, ట్రేడ్స్ మెన్ ఉద్యోగులు మెడికల్ అన్ఫిట్ అయితే వారికి సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి మరియు ఈపి ఆపరేటర్లకు. డి టు సి, సి టు బి గ్రేడ్ వారికి వెకెన్సీస్ తో సంబంధం లేకుండా ప్రమోషన్ లు ఇవ్వడానికి, అదేవిధంగా మారుపేర్లు విషయం పై అడ్వకేట్ జనరల్ దగ్గర ఉన్నందున యాజమాన్యం మారు పేర్ల సమస్యని వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా ప్రభుత్వంతో పాటు అడ్వకేట్ జనరల్ ను సంప్రదించి సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగేవిధంగా చూడాలి అని కోరారు. అదేవిధంగా మొన్న జరిగిన మెడికల్ బోర్డులో 55 మంది బోర్డు కి హాజరు అవ్వగా ఐదుగురు నీ మాత్రమే అన్ఫిట్ చేశారు అని వారికి మళ్ళీ మెడికల్ బోర్డు పెట్టాలి అని డిమాండ్ చేస్తూ మెమొరాండం అందించారు. సీఎండి సానుకూలంగా స్పందించారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

### రేపు లక్ష్మీదేవిపల్లిలోని వేడుకల నిర్వహణ

### - ఆదివాసీ సంఘాల నేత పూనెం శ్రీనివాస్



**కొత్తగూడెం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** శనివారం జరుగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆదివాసీ సంఘాల నేత, మాజీ ఎంపీటీసీ పూనెమ్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దినోత్సవ వేడుకలకు శుభాకాంక్షలు తెలుపుతూ భద్రాద్రి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి పల్లి మండలంలో గల ఎఫ్ సి ఐ గోడం- ఎస్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదురుగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ, ముఖ్యుల ఉపన్యాస సందేశ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈకార్యక్రమం( ఏ ఈ డబ్ల్యూ సి ఏ) ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం వారి ఆర్థిక, హార్దిక సహాయ సహకారంతో జరుగుతున్నందున ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ఆదివాసీ ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘాలు, అన్ని ఆదివాసీ ప్రజా సంఘాలు, యువజన, విద్యార్థి, మహిళ సంఘాలు, తాజా,మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ అనుబంధ సంఘాలు, ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తన ప్రకటనలు కోరారు.

# బొగ్గుల గోవర్ధన రెడ్డి వితరణతో విద్యార్థులకు నోటు పుస్తకాలు



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు7 :** మండల పరిధిలోని వెంకటాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలవిద్యార్థులకు రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు,కాంగ్రెస్పార్టీనాయకులు బొగ్గుల గోవర్ధన రెడ్డి వితరణతో గురు వారం నోటు పుస్తకాలను అందించారు. సుమారు 20వేల రూపాయల విలువ కలిగిన నోటు పుస్తకాలను గోవర్ధన రెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే పేద విద్యార్థులకు సహాయం చేయటం ఎంతో ఆనందాన్నిస్తుందని, గ్రామాల్లోని పాఠశాల లను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయంగా ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, మండలం క్రమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర రెడ్డి,సొసైటీ డైరెక్టర్ బూస్పల్లి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్,బూసుపల్లి జగన్ మోహన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సీపీఆర్వో సుభానికి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్ పురస్కారం

## ■ సీఎండీ బలరామ్ అభినందనలు






**కొత్తగూడెం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం సుభాని ప్రతిష్టాత్మక డాక్టర్ సి. వి నరసింహారెడ్డి -పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్-2025 పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హాల్ లో జరిగిన నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును ఎస్.డి.ఎం.సుభాని కి ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ వై బాబ్జి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలను పటిష్టంగా నిర్వహిస్తూ, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడంలో ఎస్.డి.ఎం సుభాని సీపీఆర్వో హోదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు.ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్,వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ ద్విముఖ కమ్యూనికేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సీపీఆర్వో ఎస్.డి.ఎం సుభానికి బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలో బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి సంస్థ ప్రజా సంబంధాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజా సంబంధాల విభాగంలో గల అన్ని రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ శాఖ సమర్థంగా వినియోగిస్తూ వస్తోందని నిర్వాహకులు కొనియాడారు. సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు ఎస్ డి ఎం సుభానికి జాతీయ స్థాయి లో ఉత్తమ పిఆర్ మేనేజర్ అవార్డు రావడం పట్ల సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. ఇది సింగరేణి లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయికి సింగరేణిని తీసుకెళ్లాలన్న లక్ష్యాలకు అనుగుణంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో ప్రజా సంబంధాల విభాగం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్ ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం,నివేదనతదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.రజినీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు, చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు,చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాసరావు దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



**ఈనెల 9న దేవాలయంలో చండీ హెూమం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) నందు పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హెూమం ఈనెల 8న శుక్రవారం రోజున నిర్వహించనున్నారు. ఈ చండీ హెూమం నిర్వహించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, ఆర్థిక బాధలు తొలగి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెప్తున్నాయని ఈవో తెలిపారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై టాస్క్ ఫోర్స్ సమావేశం

**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 7:** ఈ నెల 11వ తేదీ సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వ హిస్తున్నట్లుఎంపిడిఓ సురేందర్ తెలిపారు .మండల పరిషత్ కార్యాలయంలో గురు వారం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ అధ్యక్ష తన జరిగిన మండల టాస్క్ ఫోర్స్ సమా వేశంలో మాట్లాడుతూ ఏడాది పిల్లల నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండ జోల్ మాత్రలు అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వేయనున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపి ఈ మాత్రలను వేయించు కోవాల న్నారు. ఏదైనా కారణాలతో ఆరోజు మాత్రలు వేయించుకొనివారు ఈనెల18వ తేదీన వేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మన్నె ఉషా శారద, ఎంపీఓ శ్రీలక్ష్మి, ఎంఈఓ మురళీ మోహన్, సిడిపిఓ కృష్ణశ్రీ ,సిహెచ్



ఓ కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ఫారెస్ట్ పరిధిలో రోడ్డు నిర్మాణ భూమిని పరిశీలించిన డిఎఫ్ఓ

**ఎర్రుపాలెం, నవభూమి,ఆగస్టు 7 :** తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మండలం పరిధిలోనిభీమవరం నుండి కాచవరం, అయ్యవారిగూడెంనుండిబుచ్చిరెడ్డి పాలెం వరకు నిర్మించనున్న రోడ్లకు సంబంధించి ఫారెస్ట్ పరిధిలోఉన్నభూములను డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ పంచాయతీ రాజ్ అధికారులతోకలిసిగురువారంపరిశీలించారు.ఈ రెండు రోడ్లుకు ఫారెస్ట్ పరిధి లోని భూమిలో రోడ్ నిర్మాణం కొరకు అనుమతి మంజూరు కోసం పంచాయతీ రాజ్ అధికారులతో కలసి డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ జాయింట్ సర్వే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచా యతీరాజ్ ఈఈ మహేష్,ఎఫ్డిఓ వెంకన్న, ఎఫ్ఆర్ ఓ శ్రీనివాస రెడ్డి,జెఈ నరేష్, కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు,ఫారెస్ట్,పంచాయతీరాజ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# జల్ జీవన్ మిషన్ స్కీం
# పర్యవేక్షణ పట్ల శ్రద్ధ వహించాలి

- కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్
- దిశ సమావేశాలు రెగ్యులర్‌గా నిర్వహించాలి
- జల్ జీవన్ మిషన్‌పై తెలంగాణ, ఝూర?ండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్






**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 07:** జల్ జీవన్ మిషన్ పథకం క్రింద సృష్టించిన మౌళిక వసతుల కల్పన పనుల పురోగతి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ అన్నారు. జల్ జీవన్ మిషన్ పై తెలంగాణ, ఝూర?ండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాలను పర్యవేక్షించేందుకు డాష్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన లాగిన్ వివరాలను జిల్లా కలెక్టర్లు తీసుకుని వారి పరిధిలోని పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు.

దిశ సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పై సమీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశాల మినెట్స్ కాపీలను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. త్రాగునీటి సరఫరా సోర్స్ బలోపేతం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు త్రాగు నీటి సరఫరా వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈఓ, ఈఈ మిషన్ భగీరథ లాగిన్ క్రియేట్ చేయడం జరిగిందని, గతి శక్తి క్రింద 2,571 కి.మీ. పనులు పూర్తి చేశామని అన్నారు. దిశ సమావేశాలు రెగ్యులర్ గా జరుగుతున్నాయని అన్నారు. త్రాగు నీటి బల్క్ సరఫరా పనులు పూర్తి అయ్యాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలో త్రాగు నీటి సరఫరా పనులు కాకపోతే కొత్తగా మంజూరు చేసేందుకు అవకాశం పరిశీలించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటికి సంబంధించి ఎటువంటి పెండింగ్ పనులు ఉన్నా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, ఇఇ పుష్పలత, వాణిశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లిలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లు,సబ్బుల పంపిణీ, పరిశుభ్రతపై అవగాహన




**కామేపల్లి, నవభూమి, ఆగస్టు 7 :** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు వాటర్ బాటిల్లు, సబ్బులు,కోల్గేట్ పేస్టులను గురువారం పంపిణీ చేశారు. 5-10 సంవత్సరాల విద్యార్థుల కు మంచినీరు,పరిశుభ్రత,మ రుగుదొడ్డి,హైజీన్ పెంచేందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ ను ఒంటరి యో టీచర్స్ ఫెడరేషన్-ఇంటర్నేషనల్ అసిస్టెన్స్ కమిటీ, కెనడా వారి ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా చార్డు సంస్థ చైర్మన్ సామల బాబు విద్యార్థుల హైజిన్ మెయింటెనెన్స్, శుభ్రమైన దుస్తులతో పాఠశాలకు రావడం కొరకు సంసిద్ధత వంటి అంశాలను వివరించారు.చార్డ్ వైస్ చైర్మన్ గుడిచుట్టూ రామనాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు యశోద,ప్రముఖ సామాజికవేత్త,జాతీయ ఉత్తమ అవా ర్డు గ్రహీత చిలుముల రమేష్,ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జర్పల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి: సిడిపిఓ రేవతి
## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**కొత్తగూడెం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** ఆశ్వపురం మండలం మిట్టగూడెం అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ రేవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు ఎంత ముఖ్యమో గర్భిణి స్త్రీల కి, తల్లుల కి వివరించారు.బిడ్డ పుట్టిన 6 నెలల వరకు కేవలం తల్లి పాలని మాత్రమే ఇవ్వాలని తద్వారా పిల్లల వ్యాధి నిరోధకతను పెంచిన వాళ్ళం అవుతామని కాబట్టి తల్లులు లేని పోని అపోహల కి పోకుండా బిడ్డకి తల్లి పాలు త్రాగించాలని,తల్లి,బిడ్డ ఆరోగ్యానికి ముందడుగు వేయాలని, సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో మునగ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రి, టీచర్ లహరి, ఏఎన్ఎం కనకమ్మ, ఆశా యాకూబ్ అంగన్వాడి టీచర్స్ నాగమణి, కళ్యాణి, వేణి, మాలతి తదితరులు పాల్గొన్నారు.





## బచ్చోడు గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు
## ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్‌కి వినతి

- తిమ్మిడి హనుమంతరావు

**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 07-** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామం చుట్టూ 15 గ్రామపంచాయతీలకు సెంటర్ గా ఉన్నందున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ని. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు. ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకులలో ఏదో ఒకటి బచ్చోడు గ్రామానికి మంజూరు చేయాలని ఈరోజు ఖమ్మం జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్ కు గురువారం నాడు ఖమ్మంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చి బచ్చోడు చుట్టూ ఉన్న గ్రామాల పరిస్థితి. రైతుల పరిస్థితి వివరంగా వివరించి బచ్చోడికి ప్రభుత్వ రంగ బ్యాంకు ని మంజూరు చేయాలని కోరిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు ఈరోజు కలిసి వినతి పత్రం ఇచ్చినారు. బీరోలు తెలంగాణ బ్యాంకు. సుబ్లేడు గ్రామీణ బ్యాంకు. ఈ రెండు బ్యాంకులు సోలిపురం నుండి రావాలంటే 20 కిలోమీటర్లు దూర ప్రయాణం చేయాల్సి వస్తుంది . సుబ్లేడు బ్యాంకుకు వెళ్లాలన్న ప్రజలు తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉన్నది కనుక బచ్చోడు గ్రామం అయితే జీరో నుండి ఎనిమిది కిలోమీటర్ల దగ్గరలో ఉన్నటువంటిది గ్రామం కాబట్టి బచ్చోడు గ్రామంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని మంజూరు చేయాలని డిమాండ్ . ప్రజలకు రవాణా సౌకర్యం అన్ని రకాలుగా ఉన్నందున బచ్చోడు గ్రామంలో ప్రభుత్వ రంగ బ్యాంకులను ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవి ప్రసాద్ గా స్పందించి ప్రభుత్వం దృష్టికి. మంత్రిగారి దృష్టికి. కలెక్టర్ గారి దృష్టికి. రీజనల్ బ్యాంకుల పై అధికారుల దృష్టి తీసుకెళ్లి మంజూరయ్యే విధంగా సహకరిస్తానని అన్నారు. బచ్చోడు గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేస్తే బచ్చోడు తండా. జూపెడ. కాకరవాయి. ఏనేకుంట తండా. మంగలి బండ తండ. శుద్ధ వాగు తండా. సోలిపురం. పైనంపల్లి. రాజారం. లక్ష్మీదేవి పెల్లి తండా. కూసుమంచి మండలం నుండి చౌటపల్లి. బడి తండా.



గైగొల్లపల్లి. లాల్ సింగ్ తండా. సంధ్య తండాలకు సౌకర్యవంతంగా ఉంటుందని తిమ్మిడి హనుమంతరావు తెలియజేశారు. అన్ని గ్రామాల ప్రజల సహకారంతో బచ్చోడు గ్రామంలో బ్యాంకు ను ఏర్పాటు చేసేంతవరకు పోరాడుతామని హనుమంతరావు అన్నారు.

# పేద విద్యార్థులకు మదర్ స్వచ్ఛంద సంస్థ నోటు పుస్తకాల పంపిణీ





**బూర్గంపాడు ఆగస్టు 7 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలో ముసలిమడుగు గ్రామ పంచాయతీ చెందిన సందెళ్ళ రామాపురం ప్రభుత్వ పాఠశాలలో మదర్ స్వచ్ఛంద సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా బూర్గంపహాడ్ మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ల్లో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. సందెళ్ళ రానూపురం గ్రామంలోని ప్రామిక పాటశాలలో చదువుతున్న 30 మంది పేద విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ మదర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మాగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాన్సింగ్, గ్రామ పెద్దలు రాములు, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, రాము, ప్రశాంత్, జయవర్ధ శ్రీకాంత్, జోగారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ నేత బొల్లోజు అయోధ్యకు ఘన నివాళి

**జూలురుపాడు, ఆగస్ట్ 07 (నవభూమి ప్రతినిధి)–** భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి (73) బుధవారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఆయన మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ అయోధ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాలుగున్నర దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేసి హక్కుల సాధించిన నాయకుడు అని, ఆయన సేవలను కొనియాడారు.రోడ్డు ప్రమాదంలో మరణించటం అత్యంత బాధాకరమని ఆయన మరణం జిల్లా కమ్యూనిస్టు పార్టీకి, ప్రజలకు,కార్మిక ఉద్యమానికి తీరని లోటని బాధను వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సహాయ



కార్యదర్శి నాగుల్ మీరా,నాయకులు ఎల్లంకి మధు,గార్లపాటి వీరభద్రమ్,యాస రోశయ్య,గుండే పిన్ని మధుసూదన్ రావు,సిరిపురపు వెంకటేశ్వర్లు, కంచర్ల రాఘవేంద్రరావు,వీరయ్య,వలమల్ల సామేలు,లచ్చయ్య,అశోక్, రాజేశ్వరరావు,చాంద్ పాషా,రాయపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- సివిల్ వివాదాలు పోలీసులు జోక్యం చేసుకోరాదు
- ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు ఉయిక రవి



**ములకలపల్లి ఆగస్టు 7 నవభూమి:** గడపగడపకు జెండా ఎగరవేస్తూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు న్యాయవాది ఊయిక రవి పిలుపునిచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ప్రెస్ క్లబ్ నందు సోడే శ్రీను అధ్యక్షతన జరిగిన ఆదివాసి సేన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తదనంతరం నూతల మండల



అడహాక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం స్థానిక ములకలపల్లి తాసిల్దార్ గన్యా నాయక్ కి కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని అలాగే పంచనామ చేసి ఆదివాసీలకు స్వాధీనం చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు గిరిజనులకు అలాగే గిరిజనులకు గిరిజనేతరులకు గొడవ జరుగుతున్నప్పుడు, కోర్టులలో కేసులు నడుస్తున్నప్పుడు,క్రిమినల్ కేసులు నమోదు చేయరాదని, ఇది సివిల్ వివాదం కింద వస్తుందని పోలీసులు జోక్యం చేసుకోరాదని, అనేక కోర్టు ఉత్తర్వులు, సర్కులర్లు, జీవోలు ఉన్నాయని దానికి అనుగుణంగా సర్కులర్ జారీ చేయాలని అలాగే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎల్ టి ఆర్ నిబంధనలు పాటించలేదని, గిరిజ నేతరులకు ఇళ్లను కేటాయించి ఉన్నారని వాటిని వెంటనే రద్దుపరిచి అర్హులైన గిరిజనులకు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు కనితి వినోద్,కొండ్రు జంపన్న,వరస శ్రీను, కీసర విజయరావ్, కీసర నాగేష్, కొర్రి రామకృష్ణ,నాగరాజు, కనితి చిట్టి బాబు పోడియం ప్రసాద్ కుంజ పండు, సోడే రామారావు,సడియం వీరస్వామి, భకులు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**ఇల్లెందు ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని మీ –సేవ కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలో జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ జిల్లా మేనేజర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ప్రాథమికంగా మీ–సేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత,సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేసారు. కేంద్రానికి వచ్చిన ప్రజలు చేస్తున్న దరఖాస్తులు, ముఖ్యంగా ఆదాయ, మౌలిక వృత్తి, రేషన్ కార్డులు, జనన, మరణ, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు వాటి స్థితిని వివరంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎందుకు ఆ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి? అని అడిగి తెలుసుకుని, తక్షణమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ–సేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలను మోసగించకుండా పారదర్శకతతో పనిచేయాలనీ, ప్రతి వినియోగదారుని పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. కేంద్రాలలో వున్న సూచిక బోర్డులు, సేవల జాబితా, రుసుముల వివరాలు తనిఖీ చేశారు. ప్రజలకు సేవలపై అవగాహన కల్పించే విధంగా వివిధ సేవలకు సంబంధించిన రుసుముల



వివరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండటం మాత్రమే కాదు, ప్రజలకు అవి వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగా మి–సేవ కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తాం అన్నారు. ప్రజల ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి అని తెలిపారు.


# సిపిఐ నేత బొల్లోజు అయోధ్యకు ఘన నివాళి





**జూలురుపాడు, ఆగస్ట్ 07 (నవభూమి ప్రతినిధి)–** భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి (73) బుధవారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఆయన మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ అయోధ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాలుగున్నర దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేసి హక్కుల సాధించిన నాయకుడు అని, ఆయన సేవలను కొనియాడారు.రోడ్డు ప్రమాదంలో మరణించటం అత్యంత బాధాకరమని ఆయన మరణం జిల్లా కమ్యూనిస్టు పార్టీకి, ప్రజలకు,కార్మిక ఉద్యమానికి తీరని లోటని బాధను వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి నాగుల్ మీరా,నాయకులు ఎల్లంకి మధు,గార్లపాటి వీరభద్రమ్,యాస రోశయ్య,గుండే పిన్ని మధుసూదన్ రావు,సిరిపురపు వెంకటేశ్వర్లు, కంచర్ల రాఘవేంద్రరావు,వీరయ్య,వలమల్ల సామేలు,లచ్చయ్య,అశోక్, రాజేశ్వరరావు,చాంద్ పాషా,రాయపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు అయోధ్యకు అంతిమ వీడ్కోలు

- జనసంద్రమైన రామానుజవరం
- కదిలిన పల్లెలు, బరువువెక్కిన గుండెలు
- నివాళ్లర్పించిన సిపిఐ నేతలు
- కంటతడిపెట్టిన చాడా, కూనంనేని, సాబీర్ పాషా
- చిత్రపటానికి పాలాభిషేకం
- వేలాదిమందితో అంతిమయాత్ర

**మణుగూరు ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** కమ్యూనిస్టు పోరాట యోధుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అంతిమ వీడ్కోలు గురువారం అశ్రునయాల నడుమ సాగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాలు అయోధ్య భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. సూర్యపేటలో బుధవారం వేకువ జామున ప్రమాదానికి గురై తుదిశ్వాస విడిచిన ఆయనను ముందుగా ఖమ్మం జిల్లా సిపిఐ కార్యాలయానికి, ఆతర్వాత కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయానికి, అటు నుండి నేరుగా మణుగూరు సిపిఐ కార్యాలయానికి తరలించిన విషయం విధితమే. ఆయన మృత దేహాన్ని సందర్శనార్థం ఉంచి అక్కడ్నుంచి రాత్రి 10 గం.లకు అయోధ్య స్వగ్రామమైన రామానుజవరంకు చేర్చారు. గురువారం అశ్రునయాల నుడమ బరువెక్కిన గుండెలు, కన్నీటిధారలతో అంత్యక్రియలు జరిగాయి.

**జనసంద్రమైన రామానుజవరం**

అయోధ్య స్వగ్రామమైన రామానుజవరం జనసంద్రమైంది. తన అభిమాన నాయకున్ని చివరి చూపు చూసేందుకు వేలాదిగా జనం తరలివచ్చారు. ఆయోధ్య మృతదేహంపై ఎర్రజెండా, పూల మాలలు వేసి ప్రియనేతకు కన్నీటి నివాళ్లు అర్పించారు. రాష్ట్రంతోపాటు జిల్లా నలు మూలల నుండే కాకుండా ఆయనకు సుపరిచితులు సైతం అయోధ్యను కడసారి చూసేందుకు బారులుతీరారు. అయనతో పాటు ఇంతకాలం కమ్యూనిస్టు ఉద్యమంలో కొనసాగిన వారు, సమకాలీకులు జోహార్ అయ్యో అంటూ నినాదాలు చేస్తూ కన్నీటి పర్యంత మయ్యారు. ప్రధానంగా పినపాక నియోజవర్గ వ్యాప్తంగా



పల్లెలు అయోధ్య వద్దకు కదిలాయి. తాము ఇప్పుడు ఆయా గ్రామాల్లో ఉంటున్నామంటే సిపిఐ పోరాటాల ఫలితమే అని గుర్తు చేసుకుంటూ పార్థీవ దేహాన్ని చూసి బోరున విలపించారు.

**పలువురి నివాళ్లు**

సిపిఐ నేత అయోధ్యకు సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్ తో పాటు భద్రాచలం ఎంఎల్ఏ డా. తెల్లం వెంకట్రావు, పినపాక మాజీ ఎంఎల్ఎస్ఐ రేగా కాంతారావు, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సిపిఐ అనుబంధ మహిళా సంఘం, ఏఐటియూసి అనుబంధ సంఘాలైన హామాలీ, బొగ్గుముఠా సంఘం, సింగరేణి లారీ యూనియన్ నాయకులు, గిరిజన సంఘాలతో పాటు పలువురు ఘన నివాళ్లర్పించారు.

**కంటతడి పెట్టిన నేతలు**

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మృతదేహాన్ని చూసి సిపిఐ నేతలతో పాటు పలువురు కంటతడిపెట్టారు. ప్రధానంగా సిపిఐ నేతలు చాడా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషాలు వారితో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ ఒక్క సారిగా భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అదే విధంగా ఆయనతో గతంలో కలిసి పనిచేసి వివిధ పార్టీల్లో ఉన్న నాయకులు సైతం అయోధ్యతో ఉన్న సంత్సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఏదైనా ప్రజా సమస్యపై పోరాటాన్ని మొదలుపెడితే ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వదిలి పెట్టేవారు కాదని, ఆ సమస్య కోసం ఎందాకైన తెగించి పోరాటం చేసేవారని, ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేరని, కమ్యూనిస్టు పార్టీమంచి పోరాట యోధున్ని, ఉధ్యమ కెరటాన్ని కోల్పోయిందన్నారు.

**వేలాది మందితో అంతిమయాత్ర**

సిపిఐ నేత బొల్లోజు అయోధ్య అంతిమ యాత్ర వేలాది మందితో సాగింది. సుమారు నాలుగు కిలోమీటర్ల దారిపోవదునా జనం కన్నీటి నిరాజనాలు





అర్పించారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో అయోధ్య చిత్రపటానికి యువత పాలాభిషేకం చేశారు. డప్పు వాయిధ్యాలు, ఎర్రజెండాలు, విప్లవగీతాలు, జన జోహార్లతో అంతిమయాత్ర రహదారి మార్మోగింది.

ఏటూరునాగారం–మణుగూరు ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు 40 ఏళ్లపాటు అనేక నిర్భంధాలను ఎదుర్కొని, అనేక ఆటుపోట్ల నడుమ ఈ ప్రాంతంలో బలమైన ఉధ్యమాని నిర్మించిన సిపిఐ నిబంధత గల నేత బొల్లోజు అయోధ్య లేడని నిజాన్ని ఇక్కడి జనం నమ్మలేకుండా ఉన్నారు. మొన్నరాత్రే ఆయనతో చాలా విషయాలు చర్చించామంటూ కొందరు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విధివిధాలకు కట్టుబడి పనిచేయాలంటూ దిశా నిర్ధేశం చేశారని సహచరులు చెప్పుకుంటూ కంటపడిపెట్టారు. గతంలో పలుమార్లు ప్రమాదానికి గురై మృత్యుజయుడైన అయోధ్య సూర్యాపేట ప్రధాన రహదారిపై చోటు చేసుకున్న ప్రమాదంలో విగత జీవిగా మారారు. అయోధ్య మరణ ఈ ప్రాంత ఉధ్యమానికి తీరనిలోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అంటూ నేతలు పిలుపునిచ్చారు.

# మునగతో ఆదాయ అభివృద్ధి

- రైతు జమీల్ సక్సెస్ స్టోరీను వివరించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- అభినందించిన కేంద్రస్థాయి అధికారులు

**కొత్తగూడెం ఆగస్టు 7 నవభూమి ప్రతినిధి:** ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో గురువారం నిర్వహించిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్, బ్లాక్స్ పై జాతీయ స్థాయి సెమినార్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాగుతున్న మునగ (మోరింగా) సాగు గురించి వివరించారు.భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణలో అతిపెద్ద జిల్లా కాగా,50% కంటే ఎక్కువ భాగం అడవులతో కప్పబడినది.సుమారు 37 శాతం జనాభా గిరిజన సమాజానికి చెందినది.భౌగోళికంగా కలిపి ఉన్న భూములు, సమృద్ధిగా వర్షపాతం ఉన్నా,సాగు నీరు అందుబాటు తక్కువగా ఉంది.రైతులు ముఖ్యంగా పత్తి, మొక్క జొన్న వంటి పంటలు సాగు చేస్తూ తక్కువ ఆదాయం పొందుతున్నారు. పత్తిలో ఎకరాకు సగటున రూ.15,000, మక్కలో రూ.30,000 మాత్రమే లాభం వస్తోంది. ఈ నేపథ్యంలో రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మునగ సాగును ప్రోత్సహించడం ప్రారంభించింది. టీఎన్ఏయూ (కోయంబత్తూర్), స్థానిక వ్యవసాయ కళాశాల (అశ్వారావుపేట) నిపుణులతో సంప్రదించి, కర పత్రాల (పాంప్లేట్స్ )ద్వారా రైతులకు సమాచారం అందించేయడంతో ఎన్ఆర్ఈజీఎస్ వంటి పథకాల సహాయంతో చిన్న, సన్నకారు రైతులు ఖర్చు లేకుండానే మునగ సాగు ప్రారంభించగలుగుతున్నారు.




**మునగ సాగు ఆదాయ విశ్లేషన**

ఒక ఎకరాలో సుమారు 1000 మొక్కలు ఉంటాయి. కనీసం ఒక్కో మొక్కకు 100 కాయలు వచ్చినా, వాటిని రూ.2 ధరకు విక్రయిస్తే రూ.2 లక్షల ఆదాయం పొందవచ్చు. ఆకుల విక్రయంతో అదనంగా రూ.20,000 లాభం వస్తోంది. ఈ ఆదాయంతో రైతులు కూరగాయల సాగు, నాటు కోడి పెంపకం, చేపల చెరువులు వంటి అనుబంధ కార్యకలాపాలను చేపడుతూ ఏకీకృత వ్యవసాయ విధానానికి మారుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 415 ఎకరాల్లో మునగ సాగు ప్రారంభమైందని, ఇందులో 100 ఎకరాల్లో మునగను ప్రధాన పంటగా, 300 ఎకరాల్లో అంతర పంటగా సాగుచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైలారం గ్రామానికి చెందిన రైతు జమీల్ కథను కలెక్టర్ ఉదాహరణగా వివరించారు. మునగ ఆకులతో కోళ్లకు మేత వేసి అదనపు ఆదాయం పొందారు. ప్రస్తుతం ఆయన క్వయిల్ (కౌంజు పిట్టలు) యూనిట్ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు అని పేర్కొన్నారు.

ఈ ప్రాక్టీస్‌లో ప్రధానంగా రైతుల అనుమానాలను తొలగించి, భయాలను నివారించడం, గ్రామీణ స్థాయిలో విజేతల అనుభవాలు పంచుకోవడం వంటి అంశాలు, రైతులను ప్రయోగాత్మకంగా ముందడుగు వేయించేలా చేశాయని కలెక్టర్ వివరించారు. ఈ సెమినార్‌లో పాల్గొన్న కేంద్ర స్థాయి అధికారులు,ఇతర జిల్లాల కలెక్టర్‌లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమలవుతున్న మునగ సాగు కార్యక్రమాన్ని అభినందించారు.

## 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి




**అశ్వాపురం ఆగస్టు 7 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో గురువారం అత్యవసర సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు పాయం నర్సిహారావు మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసులు దినోత్సవంను మండలంలోని ప్రతి ఆదివాసి గ్రామాలలో ఆదివాసి జెండాలు ఎగర వెయ్యాలని ఈ యొక్క కార్యక్రమం వాడవాడలో జయప్రదం చేసి భద్రాచలం ఐటిడిలో జరగబోయే కార్యక్రమంలో అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ళ రమేష్, పోడియం పవన్, సీతమ్మ, సోడే రమేష్, కారం భీమయ్య తదితరులు పాల్గొన్నారు

## న్యాయం చేయాలని చంటి బిడ్డతో కోడలు ఆందోళన

### తనకు తెలియకుండా అత్తా మామలు ఆస్తులు అమ్ముకుంటున్నారు



**అశ్వాపురం ఆగస్టు 7 నవభూమి:** భర్త అకాల మరణంతో ఓ మహిళ చంటిబడ్డతో ఒంటరి జీవితాన్ని కొనసాగిస్తూ తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలని ఓ కోడలు వేడుకుంటుంది. వివరాల్లోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండలం జామ్లా తండా గ్రామానికి చెందిన దారావత్ స్వాతి కి అశ్వాపురం మండలం మిట్ట గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పిచుకల తండా గ్రామానికి చెందిన బానోత్ శివ కుమార్ తో గత మూడేళ్ళ క్రితం వివాహం జరిగింది. అయితే ఇటీవల ఆమె భర్త అకాల మరణం చెందాడు. కొంతకాలనికే స్వాతి అత్త, మామలతో మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీనితో ఆమె తన కూతుర్ని తీసుకోని తల్లి గారి ఇంటికి వెళ్ళింది. ఈ క్రమంలో ఆమె తన కూతురు భవిష్యత్ తో పాటు జీవన భృతి, వైద్య ఖర్చుల కోసం అత్త, మామలను అవసరం మేరకు కొంత డబ్బులను అడిగింది. దానికి వారు నిరాకరించడంతో మండలంలో కొంతమంది పెద్దలను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరింది. దీనితో పెద్దమనుషులు ఒక నిర్ణయానికి వచ్చి ఆమెకు న్యాయం చేసేలా వ్యవహరించినప్పటికి ఆమె ఒప్పుకోకపోవడంతో న్యాయం కోసం తన అత్త, మామలకు స్థిర, చర ఆస్తులున్నాయని వాటిని నాకు తెలియకుండా అమ్ముకుంటున్నారని, ఆస్తిలో తనకు రావాల్సిన వాటాను ఇప్పించాలని వేడుకుంటుంది.

## చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 7 :** – చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 కు పైగా స్టాల్స్ ను ప్రారంభించిన, పరిశీలించిన మంత్రి తుమ్మల – 7 ఆగస్టు నుండి 17 ఆగస్టు వరకు కొనసాగనున్న చేనేత వస్త్ర ఎగ్జిబిషన్ – కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్ లకు ఎన్నికైన వారు తయారు చేసిన వస్త్ర డిజైన్లను పరిశీలించిన మంత్రి తుమ్మల – ఎగ్జిబిషన్ లో భాగంగా ఎలక్ట్రానిక్ మడత ఆసు మిషను ను పరిశీలించిన మంత్రి తుమ్మల

# అయోధ్య లేని లోటు-పేద వర్గాలకు నష్టం





**(1 వ పేజీ తరువాయి)** ఈ ప్రాంతలో ఆయన చేసిన అనేక పోరాటాలు పలు సందర్భాల్లో చర్చకు వస్తుంటాయని, ఆయన పేదల పట్ల చూపించే అప్యాయత. వారి సమస్యల పరిష్కారానికి చూపే కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. అనంతరం బిఆర్ఎస్ పినపాక మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ పినపాక ప్రాంతంలో ఉధ్యమాల నేతగా ఉన్న ఆయోధ్యలాంటి నాయకుడు మృతి చెందడం బాధాకరని చెప్పారు. 40 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీనే నమ్ముకుని కడదాకా ఆదే పార్టీలో ఉండి నిబద్దత గల నేతగా గుర్తింపు పొందారన్నారు. పేద ప్రజల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి వారి భవిష్యతు బాటలు వేశారన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ ఈ ప్రాంత సింగరేణి సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించారని, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. ఆయనలేని లోటు సింగరేణి ఓబి కార్మికులకు తీరనిదన్నారు. బొగ్గు ముఠా కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కులను కాపాడటంలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాట పటిమను గుర్తు చేశారు. రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిస సతీష్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షులు పిర్నాకి నవీన్, బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి పోశం నర్సింహారావు, టిడిపి నాయకులు వాసిరెడ్డి చలపతి రావు, వట్టం నారాయణ, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, ముత్యాల విశ్వనాథం, మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మీ కుమారి, కె సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరావు, వీశం శెట్టి పూర్ణచంద్రరావు, ఫేహీం, అడుసుమల్లి సాయిబాబు, డి.శంకర్, రావులపల్లి రవి, దుర్గ్యాల సుధాకర్, కిలిమి ఎల్లారెడ్డి, జక్కుల రాజాబాబు, వై రాంగోపాల్, జంగం మోహన్ రావు, సుధాకర్, శ్రీనివాస్, వీరభద్రం, సిద్దెల హుస్సేన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం
- ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 7:** ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇట్టి నిధులలో రూ. 15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ, రూ. 14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు. తలపెట్టిన పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు.

నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చున్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి, బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.